GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 05-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు

7లో

- త్వరలో నాలుగు సబ్‌స్టేషన్ల ప్రారంభం
- సబ్‌స్టేషన్ల కోసం భూ కేటాయింపులు పూర్తి
- ఒక్కో సబ్‌స్టేషన్‌కు రూ.5 కోట్ల నిధుల ప్రతిపాదన
- ఇనుప విద్యుత్ స్తంభాల తొలగింపునకు ఆదేశాలు
- సిమెంట్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యం
- నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలి
- విద్యుత్‌ఘాతంతో పశువులు మృతి చెందితే వెంటనే పరిహారం
- స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయానికి సూచన
- తాగునీటి సరఫరాకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- శిథిలావస్థలోని స్తంభాల తొలగింపునకు ఆదేశం
- సీఎస్ఆర్ నిధుల సమీకరణకు ఎమ్మెల్యే హామీ
- వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాపై అధికారులకు అభినందనలు
- పటాన్‌చెరులో విద్యుత్ శాఖ సమీక్ష సమావేశం
- అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ
- మాదారం, ఉస్మాన్నగర్, బొల్లారంలో కొత్త సబ్‌స్టేషన్లకు గ్రీన్ సిగ్నల్

# తార కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

- రేపటిలోపు సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలి
- తారా కళాశాలలో విభిన్న డిగ్రీ కోర్సులు
- ఉపాధి అవకాశాలకు ప్రత్యేక కోర్సులు
- అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య
- ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడలకు ప్రాధాన్యం
- ఆధునిక ల్యాబ్‌లు, కంప్యూటర్ సదుపాయాలు
- విద్యార్థులకు జిమ్, గ్రంథాలయ వసతులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు
- బాలికలకు ప్రత్యేక ఆర్థిక సహాయం
- రాష్ట్రంలోని ఉత్తమ కళాశాలల్లో తారా ఒకటి
- జూన్ 15తో ముగియనున్న ప్రవేశ ప్రక్రియ
- సందేహాల నివృత్తికి కళాశాల సందర్శించాలని సూచన
- డిగ్రీ చదవాలనుకునే వారికి తారా కళాశాలే తొలి ఎంపిక
- కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ

6లో

# నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా జి.లక్ష్మారెడ్డి బాధ్యతల స్వీకరణ



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తు సమస్యలు లేకుండా చూస్తామని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి అన్నారు. నార్సింగి సర్కిల్ కార్యాలయంలో గురువారం ఆయన నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో సెక్రటేరియట్, వడ్డేపల్లి, జడ్చర్లలో ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఇన్‌చార్జీగా భూత్పూర్ ప్రత్యేక దృష్టి శానిటేషన్ రెవెన్యూ నార్సింగి సర్కిల్ ప్రాంతంలో డెవలప్‌మెంట్ మీద ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

# ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

5లో

- పెరుగుతున్న ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు
- ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- జూలై 5 బీసీ రణభేరి మహాసభకు 5 వేల మందితో తరలివెళ్లాలని నిర్ణయం
- సంగారెడ్డిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా సమావేశం నిర్వహణ
- బీసీల హక్కుల సాధనకు భువనగిరి సభను విజయవంతం చేయాలని పిలుపు
- అవసరమైతే ఉద్యమాలు చేపడతామని పార్టీ నాయకుల హెచ్చరిక

# చెరువుల స్థలాలను కాపాడి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**-- చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు అడికే మహేందర్**



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో ఉన్నటువంటి ముఖ్యమైన చెరువుల రక్షణ గురించి గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి చెరువులను కబ్జాల నుంచి రక్షించి వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిందిగా అలాగే చెరువుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వస్తున్నామని చెరువుల పరిరక్షణ సమితది అధ్యక్షులు అడికే మహేందర్ అన్నారు. గతంలో చార్మినార్ జోనల్ కమిషనర్‌గా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి ఆ్యధ్వర్యంలో నర్సాబాయికుంట చెరువును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరపున నిధులు మంజూరు అయినప్పటికి కొన్ని కారణాల వల్ల ఆగిపోయి ఇప్పుడు అదే జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరమైన విషయమన్నారు. అలాగే జోన్ పరిధిలో ఉన్నటువంటి పెద్ద చెరువు, పల్లె చెరువు, బుల్‌బుల్‌కుంట చెరువు, మద్దికుంట చెరువు, ఎర్రకుంట చెరువు, ఉర చెరువు, మామిడి కుంట చెరువులను, పత్తికుంట చెరువు అభివద్ధి కోసం నిధులు మంజూరు చేసి చెరువులని సుందరీకరించాలన్నారు. అలాగే చెరువులను కబ్జాల నుంచి కాపాడాలన్నారు. లక్ష్మిగూడలోని బుల్‌బుల్‌కుంట చెరువును ప్రభుత్వం తరపున ఒక కోటి అరవై లక్షల రూపాయలు చెరువు అభివృద్ధి కోసం సాంక్షన్ అయినప్పటికీ పని మొదలుపెట్టిన కొద్ది రోజులకే నిలిపేశారన్నారు. రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు పని మొదలు పెట్టలేదన్నారు. వీటిపై ఎమ్మెల్యే శ్రద్ధ తీసుకోని పనులు తొందరగా అయ్యేటట్లు చూడాలన్నారు. చెరువులో ఉన్నటువంటి తొలగించి చుట్టు పక్కల ప్రజలకు దుర్వాసన లేకుండా చూడాలన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి





**-- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**శంషాబాద్ జోన్‌లో ముగిసిన సమ్మర్ క్యాంప్--2026**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు అన్ని రంగాల్లో పాలుపంచుకున్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్--2026 ముగింపు కార్యక్రమం గురువారం శంషాబాద్ జెడ్‌పీహెచ్‌ఎస్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, క్రీడా స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శంషాబాద్ జోనల్ కమిషనర్ కె.చంద్రకళ మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు, వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సమ్మర్ క్యాంప్‌కు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. అనంతరం క్యాంప్‌లో విశేష ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, జోనల్ కమిషనర్ కె.చంద్రకళ సంయుక్తంగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి ద్వారా మూడు లక్షల ఎల్‌వోసీ అందజేత

**గండిపేట(క్రైం మిర్రర్):** సీఎం సహాయ నిధి పేద ప్రజల వరంగా ఉందని జీహెచ్‌ఎంసీ 121, 122, 123 డివిజన్‌ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. బండ్లగూడ ప్రాంతానికి చెందిన సయ్యద్ నజీర్ ఆసుపత్రి వైద్యం కోసం సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరడం ఆయన సహకారంతో ఎల్‌వోసి 3 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గురువారం బాధితుడికి ఎల్‌వోసీని అందించి మెరుగైన వైద్యం పొందాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమరా, రాంప్రసాద్ తదితరులున్నారు.





# వనస్థలిపురంలో వట్టిపల్లి స్వాతి అనే మహిళ ఆత్మహత్య

**స్వాతి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన వనస్థలిపురం పోలీసులు**

**ఎల్బీనగర్ జూన్ 4 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సాహెబ్ నగర్, విజయనగర్ కాలనీ లో నివాసం ఉంటున్న వట్టిపల్లి స్వాతి బెడ్ రూమ్ లో చీరతో ఉరి వేసుకొని మరణించింది. స్వాతికి, బాలకృష్ణతో 2021 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు భవ్యశ్రీ(4) నవ్యశ్రీ(2). బాలకృష్ణ ఆటోనగర్లో వెల్డింగ్ పని చేస్తూ జీవనం సాగి స్తున్నాడు. బాలకృష్ణ మద్యానికి అలవాటు పడి ఆన్లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్ లకు బానిస గా మారి కుటుంబాన్ని సరిగా పట్టించుకోకుండా తన భార్య స్వాతిని అదనపు కట్నం కోసం నిత్యం వేధించేవాడు, అదే విషయమై గురువారం స్వాతి బాలకృష్ణల మధ్య గొడవ జరిగింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము అని ఇన్స్పెక్టర్ రవిబాబు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన

**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక డాన్ బాస్కో జూనియర్ కళాశాలలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ అంశంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చండూర్ ఫారెస్ట్ సబ్ రేంజ్ ఆఫీసర్ సుమన్ మునుగోడు ఫారెస్ట్ సబ్ రేంజ్ ఆఫీసర్ సుచరిత విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన గ్రూపులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫా. అనూప్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుని తక్షణ కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## వార్డుల అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి
- 1, 2, 15వ వార్డుల్లో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు



**రామకృష్ణాపూర్ జూన్ 4 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 15వ వార్డుల్లో నిర్వహించిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' వార్డు సభల కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నిర్వహించిన సమావేశాల్లో ప్రజల నుంచి ఆమె వినతి పత్రాలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. వార్డుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ వార్డు సభల్లో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ కొడగాని సాంబయ్య, 2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి తిరుమల-కళ్యాణ్, 15వ వార్డు కౌన్సిలర్ అర్నె సంధ్యారాణి-సతీష్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జోనల్ కమిషనర్ కి వినతి పత్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోన్ బడంగ్‌పేట్ సర్కిల్ 60వ డివిజన్ దాతునగర్, సాయిగణేష్ నగర్, సుభాష్ చంద్రబోస్ కాలనీ, సాయి కృప కాలనీ, జయభారత్ నగర్ ఆఫీసర్స్ కాలనీలలో గుంతలుగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలని, పార్క్ ఏరియా లో పండగల ఉత్సవాల కొరకు షెడ్ నిర్మాణం చేపట్టాలని, వీధి దీపాలు ఏర్పాటు, దోమల నివారణకు ఫాగ్ చేయాలని, తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్రనేత కోలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వినతి పత్రాన్ని శంషాబాద్ జోనల్ కమిషనర్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సత్యప్రకాష్ జీ, గంగవరం సురేష్, జై కాంత్ గుప్తా, దినేష్ , తదితరులు పాల్గొన్నారు.



## మహిళా డిక్లరేషన్ హామీల అమలుకు పోరాటం కొనసాగిస్తాం

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



**కనగల్,జూన్ 04(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా, కనగల్లు మండలం తుర్కపల్లి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మహిళా డిక్లరేషన్ అమలు, మహిళల సమస్యలు, సంక్షేమ పథకాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ములుగు మహిళా డిక్లరేషన్ పేరుతో మహిళలకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే వాటిలో చాలా వరకు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రతి మహిళకు నెలకు ?2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని అన్నారు. అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇప్పటికీ అధిక వడ్డీలకు అప్పులు తీసుకునే పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో మహిళలకు 25 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. చదువుకున్న విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు, స్కూటీలు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ విషయంపై కూడా చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఐమహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి, మహిళా సంఘాలకు తగిన ఆర్థిక సహాయం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీల అమలుపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా డిక్లరేషన్‌లో ప్రకటించిన పథకాల అమలుకు అవసరమైన నిధులను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించకుండా హామీలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. మహిళల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక సాధికారత కోసం జిల్లావ్యాప్తంగా సమగ్ర సర్వేలు నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా అమలు చేసే వరకు ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. సుల్తానా, మహిళా నాయకురాళ్లు ఆదిమల్ల మారెమ్మ, బయలు యాదమ్మ, మీనమ్మ, లక్ష్మి, ప్రశాంతి, దుర్గమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ద కాలంగా అందని పరిహారం

- చర్లగూడెం ప్రాజెక్టు భూనిర్వాసితుల గోడును పట్టించుకోవాలి.
- మాదగోని మహేష్ గౌడ్



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెర్లగూడెం ప్రాజెక్టు, ఆ ప్రాంతంలోని వందలాది కుటుంబాలకు తీరని వేదనను మిగిల్చిందని, మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాదగోని మహేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలో భాగంగా తమ సొంత భూములను, ఇళ్లను ప్రభుత్వం కోసం త్యాగం చేసి, సర్వస్వం కోల్పోయిన భూనిర్వాసితులు, నేటికీ తమ హక్కుల కోసం పోరాడుతున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో, ప్రాజెక్టు బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ, మహేష్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా పునరావాసం, పునరుద్ధరణ ప్యాకేజీ నిధులు విడుదల కాకపోవడంతో, నిర్వాసిత కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం భూములిచ్చి ఎంతో ఆశతో ప్రభుత్వ నిర్ణయాల కోసం ఎదురుచూస్తున్న, పేద కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, రోజువారీ జీవనోపాధిని సైతం కోల్పోయి రోడ్డున పడే దుస్థితి నెలకొందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం బాధితుల పక్షాన నిలుస్తుందన్న నమ్మకంతో ఉన్న, ఈ నిర్వాసితులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని, తద్వారా నిరాశ్రయులైన కుటుంబాలకు, ఆర్థిక ఊరట కల్పించాలని ఆయన కోరారు. భూములు ఇళ్లు కోల్పోయిన ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి, పరిహారం అందేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విన్నవించారు. కేవలం పరిహారం అందించడమే కాకుండా, సర్వస్వం కోల్పోయిన బాధితుల భవిష్యత్తు కోసం తగిన జీవనోపాధి భరోసాను కూడా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ సమస్యపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అచంచలమైన విశ్వాసంతో ఉన్న ఈ బాధితుల కన్నీళ్లను తుడిచి, వారి జీవితాల్లో వెలుగు నింపాలని మాదగోని మహేష్ గౌడ్ తన విన్నపంలో పునరుద్ఘాటించారు.

## జగిత్యాల: లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో అవినీతి అధికారుల బాగోతం మరోసారి బయటపడింది. కొడిమ్యాల మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఖీ=ూ) మొయినుద్దీన్, లంచం తీసుకుంటూ ఏసీబీ (ూజుది) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ?ఒక బాధితుడి వ్యక్తిగత పని నిమిత్తం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొయినుద్దీన్ ఏకంగా ?80,000 లంచం డిమాండ్ చేశారు. లంచం ఇచ్చే ఉద్దేశం లేని బాధితుడు ఈ విషయాన్ని అవినీతి నిరోధక శాఖ (ూజుది) అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. ?గురువారం కొడిమ్యాలలోని అటవీశాఖ కార్యాలయంలో



బాధితుడి నుంచి ఎఫ్ఆర్ఓ మొయినుద్దీన్ ?80,000 నగదు తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు దాడి చేసి ఆయన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ?ఈ దాడులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ పర్యవేక్షించారు. లంచం తీసుకుంటున్న సమయంలోనే ఎఫ్ఆర్ఓను అదుపులోకి తీసుకున్న అధికారులు, అనంతరం కార్యాలయంలోని కీలక రికార్డులను మరియు సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ?ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు ఏసీబీ అధికారులు చేస్తున్న ఈ వరుస దాడులు అవినీతిపరుల్లో కలకలం రేపుతున్నాయి.

# కొండ సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జైశ్రీరామ్ అంటే డబ్బులు పడతాయా అంటూ హిందూ దేవుళ్లను అవమానించే విధంగా మాట్లాడిన దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఏవిధంగా చర్చిల్లో ఏర్పాటు చేసుకున్న సౌండ్ సిస్టమ్ ను ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నిస్తూ కొండ సురేఖను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసిన రాష్ట్రీయ హిందూ ధర్మరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు. నిధుల కేటాయింపు లేక చారిత్రక ప్రాధాన్యత కలిగి ఆధ్యాత్మికతను పంచుతున్న ఆలయాల నిర్వాహణకు, పూజారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని హిందూ దేవాలయాల ద్వారా ఆదాయం పొందుతున్న దేవాదాయ ధర్మా శాఖ హిందూ దేవాలయలపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు.

# డివిజన్ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు: ఎమ్మెల్యే జీఎంఆర్

- కర్దనూరులో సీసీ రోడ్డు, తెల్లాపూర్‌లో రూ.87 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని డివిజన్ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్దనూరు గ్రామం సిద్ధార్థ కాలనీలో రూ.65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, అలాగే తెల్లాపూర్ డివిజన్‌లో హుడా కమాన్ నుంచి రేడియం రోడ్డు వరకు ప్రధాన రహదారి మీడియన్, పాత్‌వే నిర్మాణం కోసం రూ.87 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. డివిజన్ల సమగ్ర అభివృద్ధి కోసం ఇటీవల మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. అతి త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధికి అదనపు నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కొత్త కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తెల్లాపూర్ ప్రాంతంలో వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, కుమార్, మాజీ కౌన్సిలర్లు లచ్చిరామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, శ్రీకాంత్, ఉమేష్, రవీందర్ రెడ్డి, నాగరాజు, ఇంజినీరింగ్ విభాగం డీఈ కృష్ణవేణి, ఏఈ ఫైజన్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు

- హాజీపూర్ పీహెచ్‌సీలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'
- రోజుకు 50 మందికి 33 రకాల పరీక్షలు
- ప్రారంభించిన ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్





**మంచిర్యాల జూన్ 4 (క్రైమ్ మిర్రర్):** హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్వయం సహాయక మహిళా బృందాల (ఐకేపీ) సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహిళా స్వయం సహాయక బృందాల సభ్యుల కోసం ప్రత్యేకంగా 33 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ 50 మంది మహిళలకు నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. విలేజ్ ఆర్గనైజేషన్ గ్రూపుల ద్వారా పేర్లు నమోదు చేసుకున్న మహిళలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి పరీక్షలు చేయించేలా గ్రూపు ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. మొదటిరోజు 50 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించి,నివేదికలు అందజేశారు. మహిళల్లో వచ్చే వివిధ రకాల రుగ్మతలతో పాటు బీపీ,మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను ముందస్తుగా గుర్తించి, సత్వర చికిత్స అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని డాక్టర్ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. 14 ఏళ్లు నిండిన ప్రతి బాలికకూ తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలని, దీనివల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చని అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రసన్న, డీఆర్‌డీఏ పీడీ స్వర్ణలత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, ఏపీఎం వెంకటేష్, సీహెచ్‌ఓలు నామ్‌దేవ్, పుట్ట సత్తయ్య, రఘుపతి, పద్మ, మలేరియా అధికారి శ్రీనివాస్, ల్యాబ్‌టెక్నీషియన్లు, నర్సింగ్ అధికారులు, ఆశాకార్యకర్తలు,మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాల్లో భాగస్వాములు కావాలి

- బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్



**క్రైమ్ మిర్రర్, ఎల్ బి నగర్ :** సామాజిక ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ పిలుపునిచ్చారు. బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ జన్మదిన వేడుకలు కొత్తపేట బీజెఆర్ భవన్ లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ ఉద్యమాలు రాజకీయాలకు అతీతంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం సామాజిక ఉద్యమాలకు కేంద్రంగా ఉందని టియుడబ్ల్యుజె జాతీయ నాయకులు ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. రాజకీయ చైతన్యం అధికంగా ఉండే ఎల్బీనగర్ ప్రాంతంలో తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున జరిగింది అని టియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ అన్నారు. ఉప్పు సత్యనారాయణ సేవలు ముందు ముందు యదావిధిగా కొనసాగించాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్త పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోతున్న ఉప్పు సత్యనారాయణకు పలువురు ప్రముఖులు జన్మదిన వేడుకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్త, వివిధ దిన పత్రికల ఇంచార్జులు కిషన్, ప్రవీణ్ కుమార్, మేకల సత్యనారాయణ, దశరథ్ గౌడ్, శేఖర్, సురేందర్, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిండిగ అలియాస్ తెలంగాణ వెంకన్న, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పిడికిలి రాజు, రాష్ట్ర ఇంచార్జి కె వి గౌడ్, టియుడబ్ల్యుజె జిల్లా నాయకులు తగరం సత్యనారాయణ, ఎల్బీనగర్ నియోజకవర్గం టియుడబ్ల్యుజె ఎల్బీనగర్ అధ్యక్షుడు సైదులు, టియుడబ్ల్యుజె ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ టియుడబ్ల్యుజె జిల్లా నాయకులు సుభాష్, శ్యామ్ బీసీ ఉద్యమ మహిళా నాయకురాలు ఉపేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ నిరుద్యోగ యువతకు జూన్ 6న నైపుణ్యాభివృద్ధి శిబిరం

- జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి బి. వెంకటేష్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు జూన్ 6న ఉదయం 11 గంటలకు సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఒకరోజు నైపుణ్యాభివృద్ధి అవగాహన, ప్రేరణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి బి. వెంకటేష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 114 మంది ఎస్టీ నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరంలో నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలపై అవగాహన కల్పించనున్నారు. అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బ్యూటీ అండ్ వెల్నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్, ఎన్ఐ-ఎంఎస్ఎంఈ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొని శిక్షణ కార్యక్రమాల వివరాలు అందించనున్నారు. అర్హత కలిగిన ఎస్టీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 15 వేల మెట్రిక్ టన్నుల గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** వైరా నియోజకవర్గం సింగరేణి మండలం గుట్టకింద గుంపు గ్రామంలో గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో 10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 15 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ధాన్యం నిల్వ చేసేందుకు గోడౌన్ లు దోహాదం చేస్తాయని అన్నారు.ప్రస్తుతం ఉన్న 5 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ లకు అదనంగా మరో 10 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 10 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ ల నిర్మాణాలు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పురోగతిలో ఉన్నాయని వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని, రానున్న రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఆహార ఉత్పత్తుల నిల్వకు 15 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ లను అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వంలో



ఎక్కడ కూడా గోడౌన్ ల నిర్మాణం చేపట్ట లేదన్నారు. ఈ ప్రాంత రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గోడౌన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు సూచించారన్నారు వీలైనంత తొందరగా గోడౌన్ పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ యస్.ఈ శ్రీనివాస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పగడాల మంజూల పట్టాభి రామయ్య సర్పంచ్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

- పెరుగుతున్న ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు
- ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- జూలై 5 బీసీ రణభేరి మహాసభకు 5 వేల మందితో తరలివెళ్లాలని నిర్ణయం
- సంగారెడ్డిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా సమావేశం నిర్వహణ
- బీసీల హక్కుల సాధనకు భువనగిరి సభను విజయవంతం చేయాలని పిలుపు
- అవసరమైతే ఉద్యమాలు చేపడతామని పార్టీ నాయకుల హెచ్చరిక
- ఆటో కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు బీసీ రణభేరి సభ విజయవంతానికి పిలుపు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అలాగే జూలై 5న భువనగిరిలో నిర్వహించే బీసీ రణభేరి మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి ఐబీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, నిత్యావసర వస్తువుల ధరల భారం కారణంగా ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుతో ఆటో కార్మికుల ఆదాయం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శాసన మండలిలో ఆటో కార్మికుల సమస్యలను ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం జరిగిన జిల్లా పార్టీ సమావేశంలో జూలై 5న భువనగిరిలో నిర్వహించే బీసీ రణభేరి మహాసభకు సంగారెడ్డి జిల్లా నుంచి 5,000 మంది కార్యకర్తలు, బీసీ యువత, మహిళలు, ప్రజలను భారీ ర్యాలీగా



తరలించాలని నిర్ణయించారు. బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, పటాన్‌చెరు టౌన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సంగారెడ్డి టౌన్ అధ్యక్షురాలు రజిత, టౌన్ అధ్యక్షుడు రవి, పార్టీ నాయకులు, ఆటో కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# మునిపల్లి, కంకోల్ పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. గురువారం మునిపల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి, విధులకు సమయానికి హాజరవుతున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రులలోని వివిధ విభాగాలను సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని సూచించారు. వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించి, ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.





# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**ఆత్మకూరు(ఎం),జూన్4/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామం గురువారం రోజున సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పార్టీ కార్యకర్తల సహకారం, పార్టీ పెద్దల సూచనల మేరకు గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మచ్చ నరసింహని కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.అలాగే ఈదులకంటి హనుమంతు రెడ్డిని గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది.నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు హృదయపూర్వక అభినందనలు. వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రామంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, పార్టీ అభివృద్ధికి వారు విశేషంగా కృషి చేయాలని కోరుకుంటున్నామన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.

# నేడు వలిగొండలో డెల్టా స్కూల్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డెల్టా స్కూల్ భవనాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం 11 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు, 1500 చదరపు గజాల విస్తీర్ణంలో 20 తరగతి గదులను అత్యాధునికంగా నిర్మించారు మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ క్లాస్ లను నిర్వహించేందుకు పాఠశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది డిజిటల్ క్లాసులను ఏసీ గదులలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో విద్యను అందించేందుకు డెల్టా హై స్కూల్ తగుఏర్పాట్లను చేసుకోవడం జరిగింది.వలిగొండ నుండి భువనగిరి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన సబ్ స్టేషన్ సమీపంలో సువిశాలమైన మైదానంలో ఈ పాఠశాలను నిర్మించారు 15 సంవత్సరాల నుండి ఈ పాఠశాలను నడుపుతున్నారు, అదే అనుభవంతో అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను నడుపుతూ ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలను సాధిస్తూ వస్తున్నారు. ఇంకా అనేకమంది విద్యార్థులు ఈ పాఠశాల నుండి డాక్టర్లు ఇంజనీర్లుగా ఎదిగారు ఆదే స్ఫూర్తితో విద్యార్థులను తీర్చిదిద్దాలన సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని నిర్మించారు, విద్యార్థులకు రక్షణగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నలువైపులా సీసీ కెమెరాలను అమర్చారు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించే ఈ పాఠశాల భవన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు పాల్గొని ఆశీస్సులు అందించాలని పాఠశాల కరస్పాండెంట్ పబ్బు శ్రీధర్ ప్రిన్సిపాల్ వెంకటేష్ కోరారు



# కలిసికట్టుగా పనిచేస్తే వార్డుల అభివృద్ధి సాధ్యం



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం),జూన్4/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి జన్మదినోత్సవం సందర్భంగా పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ నిర్వహణ

పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గురువారం పర్వేద గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఆర్డీవో పార్థసింహ రెడ్డి శంకర్‌పల్లి ఎమ్మార్వో సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై అవగాహన కల్పించారు. అలాగే పర్యావరణాన్ని కలుషితం కాకుండా సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకారం అందిస్తే జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును ప్రధానమంత్రి చేతుల మీదుగా అందుకునే స్థాయికి గ్రామాన్ని తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి పింఛన్ అందని వితంతువులకు గత రెండున్నర సంవత్సరాలుగా ప్రతి నెల తన స్వంత నిధులతో పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. ఆ పింఛన్ లబ్ధిదారులకు ఆర్డీవో పార్థసింహ రెడ్డి మరియు ఎమ్మార్వో సురేందర్ చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెగూరి సునీత వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్, జూన్ 4,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లోని 1,2,3,12,13 వార్డులలో గురువారం ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ప్రణాళికలో భాగంగా వార్డు సభలను ఆయా వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... అన్ని వార్డులలో కలిసికట్టుగా పనిచేస్తే వార్డుల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ, వ్యవసాయం,పరిశుభ్రత- పర్యావరణం, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించారు. ఆయా వార్డుల లోని సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని వార్డుల అభివృద్దే తమ లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో ఉన్న ప్రజా సమస్యలను వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో శక్తివంచన లేకుండా పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వైద్యాధికారి సిహెచ్ కాటమరాజు ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ఫ్రెండ్లీ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై సీఐ మన్మధకుమార్




వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ ప్రభుత్వ పెన్షన్లు,ఇందిరా మహిళ పథకాలు, తడి చెత్త- పొడి చెత్త వేరు చేయడం కొన్ని అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. కోఆప్షన్ సభ్యులు షేక్ నబీబి జానీ బాబా చైర్ పర్సన్ సహకారంతో సమస్యల పరిష్కార మార్గాలను తెలియపరిచారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒకే వేదిక పైకి వచ్చి నేరుగా తమ సమస్యలను ఆలకించి, పరిష్కారాలు చూపడం పట్ల ఆయా వార్డుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వీరాబాయి,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ , సిఐ జి మన్మధ కుమార్, కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బత్తుల వాణి విప్లవ కుమార్, పాక చిరంజీవి, మున్సిపల్ సిబ్బంది, వార్డు సభల నోడల్ అధికారులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తార కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

- రేపటిలోపు సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలి
- తారా కళాశాలలో విభిన్న డిగ్రీ కోర్సులు
- ఉపాధి అవకాశాలకు ప్రత్యేక కోర్సులు
- అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య
- ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, క్రీడలకు ప్రాధాన్యం
- ఆధునిక ల్యాబ్‌లు, కంప్యూటర్ సదుపాయాలు
- విద్యార్థులకు జిమ్, గ్రంథాలయ వసతులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు
- బాలికలకు ప్రత్యేక ఆర్థిక సహాయం
- రాష్ట్రంలోని ఉత్తమ కళాశాలల్లో తారా ఒకటి
- జూన్ 15తో ముగియనున్న ప్రవేశ ప్రక్రియ
- సందేహాల నివృత్తికి కళాశాల సందర్శించాలని సూచన
- డిగ్రీ చదవాలనుకునే వారికి తారా కళాశాలే తొలి ఎంపిక
- కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దోస్త్ మూడో దశ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఇది విద్యార్థులకు చివరి అవకాశమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు. దోస్త్ రెండో దశలో సీట్లు పొందిన విద్యార్థులు తమ సీట్లను ఖరారు చేసుకోవడానికి రేపటిలోపు ఆన్‌లైన్ కేంద్రాలు లేదా మీ సేవ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. లేకపోతే వారి సీట్లు రద్దయ్యే అవకాశం ఉందన్నారు. కళాశాలలో బీఏ, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, బీసీఏ, బీబీఏ, బీకాం కంప్యూటర్స్‌తో పాటు ఉపాధి అవకాశాలను పెంచే బీకాం, బీఎఫ్ఎస్ఐ, బీకాం హెచ్ఆర్, బీబీఏ, రిటైలింగ్, బీ ఫార్మసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడలు, ఆధునిక ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, జిమ్, విస్తృత గ్రంథాలయ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివిన బాలికలకు అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ద్వారా సంవత్సరానికి రూ.30 వేల స్కాలర్‌షిప్, అలాగే మలబార్ గోల్డ్ స్కాలర్‌షిప్ కింద రూ.10 వేల వరకు ఆర్థిక సహాయం అందుబాటులో ఉందన్నారు. దోస్త్ మూడో దశ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగుతుందని, విద్యార్థులు తారా ప్రభుత్వ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపల్ కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా కళాశాలను సంప్రదించాలని సూచించారు.

# గ్రామాన్ని పరిశుభ్రమైనదిగా ఆరోగ్యవంతమైన గ్రామంగా నిలుపుకుందాం:సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు(ఎం),జూన్4/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గ్రామ పజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలనీ,మన గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా,ఆరోగ్యవంతమైన గ్రామంగా ఉంచుకోవడం మన ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవచ్చు అన్నారు.అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగాన్ని తగ్గించి,వాటి నిర్మూలన దిశగా ప్రతి



గ్రామస్థుడు కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఆత్మకూరు గ్రామ పంచాయతీ నీ తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని మనస్ఫూర్తిగా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామంగా, ఆరోగ్యకరమైన జీవనంగా అభివృద్ధి చెందిన సమాజం అనే లక్ష్యంతో ముందుకు సాగుదామనీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అన్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు: ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, భూ కేటాయింపులు, పూర్తయిన సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలపై అధికారులతో చర్చించారు. పటాన్‌చెరు ఎంపీడీవఓ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇండోర్ సబ్‌స్టేషన్‌తో పాటు సింఫనీ కాలనీ, పోచారం, లక్డారం సబ్‌స్టేషన్ల పనులు తుది దశకు చేరుకున్నాయని, వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. మాదారం, రామేశ్వరంబండ, ఉస్మాన్నగర్, బొల్లారం ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు భూ కేటాయింపులు పూర్తయ్యాయని చెప్పారు. ఒక్కో సబ్‌స్టేషన్‌కు రూ. 5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాల్సి ఉందని, దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.



నియోజకవర్గంలో ఇనుప విద్యుత్ స్తంభాలు ఉండకుండా వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్‌ఘాతంతో పశువులు మృతి చెందిన సందర్భాల్లో రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా నష్టపరిహారం చెల్లించాలని సూచించారు. కొత్త సబ్‌స్టేషన్ల ప్రతిపాదనలు అందితే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. వేసవికాలంలో ప్రజలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించిన అధికారులను అభినందించారు. మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి సరఫరాకు విద్యుత్ కోతలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిధుల సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి సీఎస్ఆర్ నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఏడీఈలు సంజయ్, దుర్గాప్రసాద్, నాగరాజు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టెంపాడు పంచాయతీ నిధులపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం.

- స్పష్టం చేసిన నాంపల్లి ఎంపిడివో ఆర్కే శర్మ
- అభివృద్ధి అధికారుల నిర్లక్ష్యం సర్పంచులకు తప్పని తిప్పలు.
- నిధుల అప్లోడ్‌లో గందరగోళం.. చిట్టెంపహాడ్ సర్పంచ్ ఆవేదన

**నాంపల్లి(క్రైమ్ మిర్రర్):** నాంపల్లి మండలంలో జరిగిన సాంకేతిక తప్పిదాలు, స్థానిక ప్రజా ప్రతినిధులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయి. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, 15వ ఆర్థిక సంఘం నిధుల బిల్లుల అప్లోడ్ ప్రక్రియలో అధికారుల, అనాలోచిత ధోరణి ఇప్పుడు గ్రామాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో సిబ్బంది చేసిన తప్పుల వల్ల, ఒక గ్రామపంచాయతీకి చెందిన బిల్లులు మరో గ్రామపంచాయతీ డాటాలో నమోదయ్యాయి. ఈ పరిణామాన్ని అదునుగా చేసుకున్న స్థానికులు, సర్పంచులు నిధులను పక్కదారి పట్టించారని ఆరోపణలు గుప్పిస్తుండటంతో సర్పంచులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిట్టెంపాడు గ్రామపంచాయతీకి సంబంధించిన, సుమారు 49 వేల రూపాయల బిల్లు, పసునూరి గ్రామపంచాయతీ పేరుతో, బిల్లులు పోర్టల్‌లో అప్లోడ్ కావడంతో ఈ గందరగోళం బయటపడింది. సాంకేతిక లోపం వల్ల జరిగిన ఈ పొరపాటును, అవినీతిగా చిత్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో, ప్రచారం జరుగుతుండటంతో సర్పంచుల ప్రతిష్ట మసకబారుతోంది. మా గ్రామంలో జరగని పనులకు బిల్లులు ఎలా వస్తాయి? వేరే గ్రామం పనులు మా ఖాతాలో ఎలా చేరాయి?" అంటూ ప్రజలు నిలదీస్తుండటంతో, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. బిల్లుల అప్లోడ్ ప్రక్రియలో కనీస జాగ్రత్తలు తీసుకోకుండా, బాధ్యతారహితంగా వ్యవహరించిన అధికారుల వల్లే, తమకు ఈ దుస్థితి దాపురించిందని సర్పంచులు వాపోతున్నారు. ప్రభుత్వ పోర్టల్‌లో నమోదైన ఈ వ్యత్యాసాలను వెంటనే సరిదిద్దాలని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని బాధితులు కోరుతున్నారు. జరిగిన పొరపాట్లపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై నాంపల్లి ఎంపీడీవో ఆర్కే శర్మ స్పందిస్తూ.. అప్లోడ్ ప్రక్రియలో సాంకేతిక లోపాలు జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారు. కానీ నిధుల దుర్వినియోగం ఏమీ జరగలేదని, ఆయా గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు, ఏమాత్రం తేడా లేకుండా వాటికే మంజూరయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ, అధికారుల అజాగ్రత్త వల్ల నిందలు మోయాల్సి వస్తోందని చిట్టెంపహాడ్ గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేసారు.







# ప్రమాద భీమా చెక్కు అందజేత

- బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సూర్యాపేట జిల్లా ఎల్డీఎం వెంకట నాగ ప్రసాద్

**క్రైమ్ మిర్రర్, కోదాడ:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎల్డీఎం వెంకట నాగ ప్రసాద్ అన్నారు. కోదాడ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మొగలాయికోట గ్రామంలో ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారునికి చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు కారు యాక్సిడెంట్ లో మరణించిన పెద్దపంగు వెంకటి కుటుంబానికి 2 లక్షల రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు ఆర్థికంగా రక్షణ పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ద్వారా ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వికలాంగత్వం సంభవించినప్పుడు ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారునికి బీమా క్లెయిమ్‌కు సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బీమా, పొదుపు, డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మొగలాయికోట గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి బ్యాంకింగ్ సేవలు, సామాజిక భద్రతా పథకాలు, డిజిటల్ లావాదేవీలు మరియు ఆర్థిక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, బ్యాంకు అధికారులు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తా

- కొయ్యలగూడెంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సభ
- సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్



**చౌటుప్పల్, జూన్ 4, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామంలో గురువారం ప్రజాపాలన–ప్రగతిప్రాణాళిక 99 రోజుల కార్యక్రమం ప్రణాళికలలో భాగంగా గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ పలు అంశాలపై చర్చించారు. గ్రామంలోని అన్ని వార్డులను తీర్చిదిద్దుతానని, గ్రామ అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి వార్డులోని ప్రజా సమస్యలు వివిధ ప్రభుత్వ శాఖ అధికారుల సహకారంతో శక్తివంచన లేకుండా పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్, ఎంపీడీఓ విజయ కుమార్, ఎస్ ఐ కృష్ణమల్, నితీష్, విశాల్, ఆర్ ఐ రాంరెడ్డి, ఏవో ముత్యాల నాగరాజు, యాదయ్య, ఏపీఎం అంజిరెడ్డి ఉపసర్పంచ్ జెల్ల పవన్, సుజాత నగేష్, సురేష్ గౌడ్ సురేందర్, మురళి, యాదయ్య, పద్మ రెడ్డి, నారాయణ, శ్రీనివాస్, ప్రణతి, మాధవి, రాధ రాణి, వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నూతన డీఈఓను కలిసిన బీఆర్ఎస్వీ నాయకులు



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 04:** సంగారెడ్డి జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన రోహిణిని బీఆర్ఎస్వీ నాయకుడు అఖిల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అఖిల్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బత్తుల విక్రమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**చండూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "పర్యావరణ వారోత్సవము" కార్యక్రమములో భాగంగా మొదటి వార్డుసభ సమావేశము గురువారం స్థానిక ప్రభుత్వ గెస్ట్ హౌస్ నందు నిర్వయించారు. చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, 6వ వార్డు వార్డు ఆఫీసర్ ఏ. జగన్, 10 వార్డు వార్డు ఆఫీసర్ జి. శ్రీరాములు అద్వర్యంలో వార్డు సభలు నిర్వహించారు. చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ, పారిశుద్యం మరియు పరిశుభ్రత, ఇంకుడు గుంతలు ఏర్పాటు గురించి ప్రసంగించారు. రాబోవు వర్షాకాలం సన్నద్దతలో భాగంగా శిధిలావస్థలో ఉన్న ఇండ్ల తొలగింపు మరియు రోడ్ల వెంట నీరు నిల్వ ఉండకుండా, కంపచెట్ల తొలగింపు, మురికి కాలువలు పూడిక తొలగింపు గురించి మరియు రాబోవు వర్షాకాలంలో వర్షస్థాయి తక్కువగా నమోదు అవుతుంది అని పర్యావరణ శాస్త్రవేత్తలు తెలియజేయడం వలన ప్రజలు నీటినీ పొదుపుగా వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ మాట్లాడుతూ వార్డులో ఈ మద్య చేపట్టిన కంపచెట్ల తొలగింపు, విధి దీపాల ఏర్పాటు గురించి తెలియజేసారు అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని అయన తెలియజేసారు. కార్యక్రమములో భాగంగా కరపత్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ జి. రాములు, కో-ఆప్షన్ సభ్యులు గౌరవ కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, యం.డి. సలీమాషరీఫ్ , వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, ఎ. జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్, ఆర్పీలు మరియు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.




# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై జాడీ శ్రీధర్

**కాకతీయ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం...**

**వాహనాల తనిఖీలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన**



**రామకృష్ణాపూర్, జూన్ 4 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలోని కాకతీయ కాలనీలో గురువారం ఎస్ఐ జాడి శ్రీధర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులతో సమావేశమైన పోలీసులు వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 32 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, పత్రాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జాడి శ్రీధర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల ఫోన్‌కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రత్యామ్నాయ పంటలతోనే అధిక లాభాలు

**చిన్న, సన్నకారు రైతులు కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలి**

**రాపల్లి గ్రామసభలో కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జూన్ 4: (క్రైమ్ మిర్రర్):** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం రాపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్నందున స్థానిక పరిస్థితులకు అనుగుణమైన పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఒకే రకమైన పంటను సాగు చేయడం వల్ల భూసారం తగ్గుతుందని, పంటల మార్పిడి విధానాన్ని అనుసరించాలని చెప్పారు. ప్రభుత్వం ధ్రువీకరించిన విత్తనాలు, నానో యూరియా, డీఏపీ వంటి ఎరువులనే వినియోగించాలని సూచించారు. యాప్‌లో నమోదైన రైతులకు సాగు వివరాల ఆధారంగా విడతల వారీగా యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పత్తి సాగులో ఎకరానికి 14 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించే అవకాశం ఉందని, మద్దతు ధర కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులు కూరగాయల సాగు చేపడితే అదనపు ఆదాయం పొందవచ్చని, ఇందుకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థంగా సాగుతుండటంతో జిల్లాలో ఇప్పటివరకు డెంగ్యూ కేసులు నమోదు కాలేదని తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి కంపోస్టు తయారీకి వినియోగించాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, జనగణన కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను అమలు చేస్తున్నామని, ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి వెంకట్‌రెడ్డి, ఎంఈవో తిరుపతి, సర్పంచ్ రామ్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన డీఈఓ ను సన్మానించిన ట్రస్మా



**చండూరు, క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా (డీఈవో) బాధ్యతలు స్వీకరించిన సుశీందర్ రావు గారిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రస్మా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నల్గొండ డీఈవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా విద్యాభివృద్ధికి డీఈవో సుశీందర్ రావు నాయకత్వంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి విద్యారంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారంలో కూడా సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలను రెండింటిని సమానంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు కందాల పాపిరెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వీ. రావు, జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి ట్రస్మా నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ అజీజ్, శంభు లింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, కన్నయ్య, శ్రీనివాస్, కనయ్య, రామకృష్ణ, గొట్టిపర్తి చంద్రశేఖర్, మట్ట అంజన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య గౌడ్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొని నూతన డీఈవో గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, జిల్లా విద్యాభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.